## శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ సుంకులమ్మ దేవి..



విభారే న్యూస్ సెప్టెంబర్ 24 ఎమ్మిగనూరు..పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన శ్రీ సుంకులమ్మ దేవి ఆలయం లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు శ్రీ సుంకులమ్మ దేవి భక్తులకు శ్రీ అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ప్రాతః కాలంలోనే అమ్మవారికి అర్చన అభిషేకం వివిధ రకాల పూల అలంకరణ నిమ్మకాయల మాల వేసి ప్రత్యేకంగా అన్నపూర్ణ దేవి అలంకరణ చేసి ప్రసాదము అమ్మవారికి నివేదన చేసి మహా మంగళహారతిని ఇచ్చారు. అమ్మవారి దర్శనార్థం భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యనీ సమర్పించి తమ తమ యొక్క మొక్కులు తీర్చుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి అలంకరణలో నాగరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఓజీ ఫీవర్ 50 అడుగుల పవన్ కళ్యాణ్ కటౌట్‌కు అంబరానంటిన సంబరాలు



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 24-?నంద్యాల పట్టణంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సంబరాలు అంబరాన్ని తాకాయి. రాబోయే 'ఓజీ' సినిమా విడుదల కాకముందే, పట్టణం మొత్తం ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. అభిమానులు తమ అభిమాన నటుడిపై ఉన్న ప్రేమను చాటుతూ, సంగీత్ థియేటర్ వద్ద ఏకంగా 50 అడుగుల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కటౌట్ పట్టణంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.?ముందస్తు విజయోత్సవ అభినందనలు!?ఈ సంబరాల్లో అభిమానులు డీజే పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, బాణసంచాకాల్చితమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి, "ఆల్ ది బెస్ట్ ఓజీ" అంటూ పవన్ కళ్యాణ్‌కు ముందస్తుగానే విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మెగా ఫ్యాన్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంబరాల్లో జనసేన పార్టీ నాయకులు పిడతల సుధాకర్, పబ్బతి రవి, సాయి, సందీప్, ప్రసాద్ తదితరులు పాల్గొని అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.?'ఓజీ' సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను, పవన్ కళ్యాణ్‌కు ఉన్న అపారమైన అభిమాన బలాన్ని ఈ సంబరాలు మరోసారి నిరూపించాయి. ఈ ఉత్సవాలతో నంద్యాల పట్టణం పవన్ కళ్యాణ్ ఫీవర్‌తో ఊగిపోయింది.

## జీవో5 రద్దు చేయకపోతే భారీ రాజకీయ దెబ్బ తప్పదు

### కాపు-బలిజ మనోభావాలను దెబ్బతీయొద్దని ప్రభుత్వంపై ఆగ్రహం




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 24-:ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీవో నెంబర్?5పై బనగానపల్లె బలిజ సంఘం నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, దొమ్మర కులస్తులను గిరి బలిజగా గుర్తిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.నాయకులు మాట్లాడుతూ, ఈ జీవో కాపు?బలిజ సమాజాల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని మండిపడ్డారు. సమాజ చరిత్ర, సంప్రదాయాలను వక్రీకరించేలా తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జీవో?5ను రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఎన్నికల్లోనూ దీని ప్రభావం ఘాటుగానే ఉంటుందని హెచ్చరించారు. "సమాజ గౌరవం కోసం ఏ స్థాయికైనా పోరాడతాం. అవసరమైతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం" అని నాయకులు స్పష్టం చేశారు.ఇంకా మాట్లాడుతూ, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రభుత్వం సమాజాల మధ్య విభేదాలు సృష్టించకూడదని ఘాటుగా హెచ్చరించారు. సమాజ గౌరవాన్ని కాపాడటం కోసం ఏకతాటిపైకి వస్తామని తెలిపారు.తరువాత ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకుని, అధికారికి మెమొరాండం సమర్పించారు.

## కార్తీక మాసం నందు శ్రీకృష్ణ కాలచక్ర యాగనిర్వహణ...





విభారే న్యూస్ సెప్టెంబరు 24 ఎమ్మిగనూరు..శ్రీకృష్ణ కాలచక్ర 87వ విశ్వశాంతి మహాయాగములకు, ఎమ్మిగనూరు పట్టణం నందు వీవర్స్ కాలనీలో గల వీవర్స్ కాలనీ గ్రౌండ్ అనుమతి కోరుతూ ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీవీజయ నాగేశ్వర్ రెడ్డిసహకారంతో ఆదోని సబ్ కలెక్టర్, వై డబ్ల్యు సి ఎస్ అఫీషియల్ పర్సనల్ ఇంచార్జ్, భరద్వాజ మౌర్య ని శ్రీ కృష్ణ జ్యోతి చైతన్య యాగ సమితి సభ్యులు అనుమతి పత్రాన్ని, సబ్ కలెక్టర్ కార్యాలయము ఆదోని నందు అందజేశారు. శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వాముల వారు మహా యాగ సందర్శనార్థం బుధవారం రోజు ఉదయం ఎమ్మిగనూరు పట్టణము నందలి వీవర్స్ కాలనీ గ్రౌండ్ ను పరిశీలించారు. మాజీ శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మర్యాదపూర్వకంగా శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వాములవారిని వివర్స్ కాలనీ గ్రౌండ్ నందు కలుసుకొని కలుసుకొని మహా యాగమునకు సంబంధించిన అంశాలపై స్వామితో చర్చలు జరిపి, కార్తీక మాసం నందు జరుగు, శ్రీకృష్ణ కాలచక్ర మహాయాగం సంపూర్ణంగా పరిపూర్ణంగా విజయవంతం కావాలని, మాజీ శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తన సహకారం మహాయాగమునకు అందజేస్తామని తెలియజేశారు.సర్వ మానవ కళ్యాణార్థం ప్రజా శ్రేయస్సు యశస్సు ఆరోగ్య క్షేమ పీడిత ప్రజల కోసం ఈ మహా యాగం నిర్వహిస్తున్నామని, సకల సౌభాగ్యాలతో విశ్వ మానవులు, ఆయురారోగ్య సంపదలతో, ఆనందమయ జీవనం గడపాలని ఈ మహా యాగం నిర్వహిస్తున్నామని శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వాములవారు తెలిపారు. శ్రీకృష్ణజ్యోతికాలచక్రయాగసమితి సభ్యులు, సత్యనారాయణ రెడ్డి, మాచాని వెంకటేష్, మాచాని నాగరాజ్, మాచాని లక్ష్మిరెడ్డి, కె ఆర్ నటరాజ్ రెడ్డి, కే శ్రీనాథ్ రెడ్డి, కెఆర్ ప్రభాకర్ రెడ్డి, కె.పి ఈరన్న, కే పి శేషయ్య శెట్టి, బైలుప్పల షఫీయుల్లా, కామలే గణేష్, మాచాని సోమేశ్, మరియాని రాజు, హరి ప్రసాద్ శెట్టి, చెరుకు రమేష్ శెట్టి, నాగ కుమార్ శెట్టిజనార్ధన శెట్టి, మాణిక్య రెడ్డి, ప్రసన్న వెంకటేష్, ఈ మహా యాగమునకు సారదులుగా వ్యవహరిస్తున్నారు.

## ఘనంగాకర్నూల్ లో వస్త్రాలయ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన సినీనటి నిధి అగర్వాల్

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఎంపీ బస్తిపాటి నాగరాజు





విభారే న్యూస్ కర్నూల్ ప్రతినిధి. సెప్టెంబర్ 24... కర్నూలు నగరంలోని నంద్యాల రోడ్డు సమీపంలో వస్త్రాలే షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హరిహర వీరమల్లు ఫేమ్ నటి నిధి అగర్వాల్ పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు డీజే వెంకటేష్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా సినీనటి నిధి అగర్వాల్. కర్నూల్లో వస్త్రాలయ షాపింగ్ మాల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని వస్త్రాల షాపింగ్ మాల్ లో అతి తక్కువ ధరలో కుటుంబం అందరికీ కావలసిన బట్టలను ఒకే చోట కొనవచ్చు అని అన్నారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ మన స్థానికుడైన గోపాల్ రెడ్డి గారు వస్త్రాల షాపింగ్ మాల్ స్థాపించడం సంతోషంగా ఉందన్నారు ఇలాంటి షాపింగ్ మాల్స్ మరిన్ని నెలకొల్పుతో కర్నూలు కీర్తిని పెంచాలని ఆయన అన్నారు వస్త్రాల షాపింగ్ మాల్ ఎండి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాలం మారుతుంది. కాలంతో పాటు మనుషులు మారిపోతున్నారు. మనుషుల అభిరుచులకు అనుగుణంగా రిటైల్ మార్కెటింగ్ ట్రెండ్స్ విప్లవాత్మకమయిన మార్పులకు లోనవుతున్నాయి. షాపింగ్ కేవలం ఒక అవసరం' అనే కాలం అంతరించింది. ఎంత నాణ్యమయిన వస్తువుల్ని ఇస్తున్నాము, ఎంత సరసమయిన ధరలకు అమ్ముతున్నాము అనే కాకుండా, షాపు ప్రాంగణాన్ని అందంగా తీర్చిదిద్ది, కష్టమర్లతో ఆహ్లాదంగా వ్యవహరించి వాళ్ళ షాపింగ్ అనుభవాన్ని ఎంత రసవత్తరంగా మలిచామన్నది అత్యంత ప్రధానాంశంగా మారింది. షాపింగ్ అంటే ఇంటిల్లిపాదికీ అదొక అద్భుతమయిన అనుభూతి. అన్ని రంగాల్లోనూ స్పెషలైజేషన్ ప్రధానమయినది. ఫ్యాషన్ ప్రపంచంలో ఎవరికి వారు ఎక్స్ క్లూజివ్ గా ఉండాలని కోరుకుంటున్నారు. ఫ్యామిలీ ఎక్స్ క్లూజివ్ షోరుమ్స్ ఉనికిలోకి వస్తున్నాయి.కాలంతో పాటు కలిసి అడుగు ముందుకు వేయాలనే మహదాశయంతో ఆకారం ధరిస్తున్న షాపింగ్ స్పాట్ "వస్త్రాలయ షాపింగ్ మాల్"."వస్త్రాలయ షాపింగ్ మాల్" నాణ్యతనీ, విస్తారమైన రేంజ్ ని, కాంపిటీటివ్ ధరల్ని వాగ్దానం చేస్తుంది. అద్భుతమైన షాపింగ్ అనుభూతినందించే షోరూమ్. అపరిమితమైన కలక్షన్స్, అద్భుతమైన మోడల్స్ అత్యంత అందుబాటు ధరలతో పట్టు శారీస్, ఫ్యాన్సీ శారీస్, హై ఫ్యాన్సీ శారీస్, డ్రస్ మెటీరియల్స్, చుడిదార్స్, రెడీమేడ్స్, లెహంగాస్, లేడీస్ వేర్, వెస్ట్రన్స్, పార్టీ వేర్, కుర్తీస్, ఉమెన్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్, హోం ఫర్నీషింగ్ మరియు 1 గ్రాంగోల్డ్ మొదలగునవి.. మొదలగునవి లభించిన అని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినిగం చేసుకోవాలని ఆయన కోరారు

## నంద్యాల జిల్లాను బీజేపీ కంచు కోటగా చేస్తాము :జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు

### మోదీ జన్మదినోత్సవం సందర్భంగా ఘన సేవా పక్షోత్సవాలు, భారీ ర్యాలీ మరియు బ్లడ్ క్యాంప్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 24-:నందికొట్కూరులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అధ్యక్షతన ఘన ర్యాలీ మరియు బహిరంగ సభ నిర్వహించబడింది. పటేల్ సెంటర్ నుండి ప్రారంభమైన ర్యాలీని జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, ప్రజలు సమాహారమై నినాదాలతో మద్దతు తెలిపారు.సభలో అభిరుచి మధు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో నంద్యాల జిల్లాను బీజేపీ కంచు కోటగా మార్చే తుది లక్ష్యాన్ని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి, కార్యకర్తలకు స్థిరమైన కేంద్రాలుగా మారుస్తామని తెలిపారు.అలాగే, కూటమి ప్రభుత్వంలో బీజేపీకి కేటాయించిన ఎన్ని సీట్లు ఉన్నా, ఆ ప్రాంతాల్లో తప్పకుండా బీజేపీ జెండా ఎగరవేస్తామన్నారు. ఆయన మాటల్లో ధైర్యం, పట్టుదల స్పష్టంగా ఉ ండగా, కార్యకర్తలలో ఉత్సాహం పుడిపెట్టింది.కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, గూడూరు రవికుమార్, మండల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రజా సేవా చైతన్యానికి మద్దతుగా, మేఘా బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేసి, రక్త దాన కార్యక్రమం ద్వారా సమాజానికి సేవ అందించారు.అభిరుచి మధు అన్నారు: "ప్రజల కోసం,పార్టీకోసంమన పయత్నంఎప్పటికీకొనసాగుతుంది.నంద్యాల జిల్లా ప్రతి నియోజక వర్గంలో బీజేపీ ఉద్యమం బలంగా నిలబడేలా చేస్తాము. జెండా ఎగరడం మాత్రమే కాదు, సేవా కార్యక్రమాలు, ప్రజల చైతన్యం అన్ని బలపరిచేలా చేస్తాం."ఈ కార్యక్రమం, ర్యాలీ, బహిరంగ సభ, బ్లడ్ క్యాంప్ కేంద్రమైనది గా నిలిచినది, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలందరి ఉత్సాహానికి నిలువెత్తు లాంటి అనుభవంగా మారింది.

## వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

### సమయ పాలన తప్పని సరిగ్గా పాటించాలి లేకపోతే కఠిన చర్యలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 24-వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. ఆర్. వెంకటరమణ గడివేముల మరియు తలముడిపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి విభాగం, రోగులకు అందే సేవలు, మందులు, రికార్డులు, వైద్య సిబ్బంది ప్రవర్తనలను సమగ్రంగా పరిశీలించారు.సమయపాలనలో లోపం ఉన్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .జాతీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐఈసీ మెటీరియల్ ప్రజలకు అందుబాటులో ఉంచకపోతే చర్యలు తప్పవు.కాన్పు వార్డులో గర్భిణీ స్త్రీలకు సక్రమమైన మాతాశిశు సంరక్షణ, రాయితీలు సమయానికి అందకపోతే కఠిన చర్యలు తీసబడతాయి.మందుల గది, ల్యాబ్, వ్యాధినిరోధక టీకాల గది తనిఖీ చేయబడింది.ఎన్ సీడి? సీడి సర్వే, ఎయిడ్స్, లెప్రసి, స్కూల్ విద్యార్థుల ఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వాహనంలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.వైద్యాధికారి, సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఈ హెచ్చరికలను కట్టుబడి అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.




## ఉత్సాహంగా ముగిసిన గురు రాజా ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 24-: శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందాల కోసం నిర్వహించిన గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. వారియర్స్ జట్టు విజేతగా నిలవగా, లెజెండ్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ టోర్నమెంట్‌ను శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించారు.?విజేతలకు బహుమతులను నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మూడు జట్లు – టైటాన్స్, లెజెండ్స్, వారియర్స్ – హోరాహోరీగా తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో వారియర్స్ జట్టు, లెజెండ్స్ జట్టుపై 16 పరుగుల తేడాతో గెలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. విజేత జట్టు కెప్టెన్ సుబ్బారావు, రన్నరప్ జట్టు కెప్టెన్ షేక్షావలి రెడ్డి తమ తమ ట్రోఫీలను అందుకున్నారు.?వ్యక్తిగత ప్రదర్శనలకు గాను, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును షాహిన్ షా గెలుచుకున్నారు. బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా రాజు, బెస్ట్ ఫీల్డర్‌గా చైతు, బెస్ట్ బౌలర్‌గా మనోహర్ రెడ్డి, ఫైనల్స్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా గోపాల్ ఎంపికయ్యారు. వీరికి ట్రోఫీలతో పాటు నగదు బహుమ తులు కూడా అందజేశారు. ఉపాధ్యాయుల్లో ఉత్సాహం నింపేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మనోహర్ రెడ్డి, శివకుమార్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**